సీపీఐ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి

- మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు

ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే

చౌటుప్పల్, డిసెంబర్ 19 : ఉమ్మడి నల్లగొండ జిల్లా కేంద్రంలో సీపీఐ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 30న నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు పిలుపునిచ్చారు. చౌటుప్పల్‌లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో గురువారం బహిరంగ సభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఐ చేసిన పోరాటాలను ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, నాయకులు పగిళ్ల మోహన్ రెడ్డి, ఉడుత రామలింగం, కొండూరి వెంకటేశ్, పిల్లి శంకర్, కొండె నర్సింహ, ఎస్ఏ రహమాన్, బద్దుల సుధాకర్, వి.వెంకటేశ్, కొక్కు సైదులు, ఎడెల్లి శ్రీను, ఆరుట్ల బాబు, కొరగాని ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పగలే వెన్నెలాయె!

భూదాన్‌పోచంపల్లిలో పగలు వెలుగుతున్న వీధిలైట్లు

భూదాన్‌పోచంపల్లి, డిసెంబర్ 19 : పట్టణ కేంద్రంలో గురువారం పట్టపగలే విద్యుత్ దీపాలు వెలుగుతూ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతున్నాయి. దీంతో విలువైన విద్యుత్ వృథా అవుతుందన్న విమర్శలు వెలువెత్తుతున్నాయి. భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలో ప్రధాన వీధుల్లో గత రెండు రోజులుగా రాత్రి, పగలు లేకుండా విద్యుత్ దీపాలు వెలుగుతున్నాయి. విద్యుత్‌ను ఆదా చేయాల్సిన సిబ్బంది, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇకనైనా సకాలంలో లైట్లు బంద్ చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

'కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి'

ఆలేరు టౌన్, డిసెంబర్ 19 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సీపీఐ(ఎంఎల్)ఎన్‌డీఆర్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కోమటిరెడ్డి అనంతరెడ్డి అన్నారు. ఆలేరులోని పార్టీ కార్యాలయంలో గురువారం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంవత్సరం గడుస్తున్నా ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నదన్నారు. రైతులకు రుణమాఫీ, కౌలు రైతు, ఆటో కార్మికుల హామీ, ఇందిరమ్మ ఇండ్లు, ఉద్యోగాల భర్తీ, పెన్షన్ పెంపును ప్రభుత్వం నీరుగార్చిందని తెలిపారు.

కార్యక్రమంలో నాయకులు జెన్నె మల్లేశ్, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు పంగ రవి, ఐఎఫ్‌టీయూ పంగ అంజయ్య, పి వరలక్ష్మి, వి. బాలమల్లేశ్, కె చంద్రయ్య, కె రాజయ్య, ఎ.కర్ణాకర్, పి.నాగరాజు, టి.శ్రవణ్, పి.ప్రశాంత్, ఎం.యాదయ్య, ఎన్.లక్ష్మీనర్సయ్య పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

ఉపాధ్యాయులతో విద్యార్థినులు

చౌటుప్పల్, డిసెంబర్ 19 : చౌటుప్పల్ పట్టణంలోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒక రోజు ఉపాధ్యాయులుగా మారి తోటి స్నేహితులకు పాఠాలు బోధించారు. భోజన విరామం తర్వాత బోధించే సమయంలో తమకు ఎదురైనా అనుభావాలను పంచుకున్నారు. అంతేకాకుండా అన్ని రంగాల్లో ఉపాధ్యాయ వృత్తి కీలకమైనదని పలువురు పేర్కొన్నారు.

మందనపల్లి స్కూల్‌లో గ్రంథాలయం ప్రారంభం

మాట్లాడుతున్న ఎంపీడీఓ సత్యాంజనేయప్రసాద్

ఆలేరురూరల్, డిసెంబర్19 : మండలంలోని మందనపల్లి ప్రాథమిక పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ ఎస్ఎల్ ఫౌండేషన్ సహకారంతో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయగా గురువారం ఎంపీడీఓ సత్యాంజనేయప్రసాద్ గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఎస్ఎల్ ఫౌండేషన్ భవిష్యత్తులో గ్రామంలోని విద్యార్థులకు ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోటగిరి పాండరి, మాజీ ఉప సర్పంచ్ జంపాల సత్యనారాయణ, కాంప్లెక్స్ హెచ్ఎం మంజుల, ఉపాధ్యాయులు అఖిల, బబిత పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో యువకుడు ఆత్మహత్య

నోముల స్వామి

రామన్నపేట, డిసెంబర్19: కుటుంబ కలహాలతో జీవితంపై విరక్తి చెంది యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని నీర్నెముల గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన నోముల లక్ష్మయ్యకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. పెద్ద కుమారుడైన స్వామి (36) ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. పదిహేను సంవత్సరాల క్రితం సౌందర్యతో వివాహం జరిగింది. వారికి ఒక బాబు పుట్టాడు. బాబు పుట్టిన కొద్దిరోజులకే సౌందర్య మృతి చెందింది. దీంతో చిట్యాల మండలం నేరడ గ్రామానికి చెందిన శిరీషతో 10సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు సంతానం. ఈనెల 17న భార్య, పిల్లలతో కలిసి నేరడకు వెళ్లాడు. 18న స్వామి ఒక్కడే స్వగ్రామానికి తిరిగి వచ్చాడు. గురువారం తన భార్యకు ఫోన్‌చేసి నీర్నెములకు రమ్మని చెప్పాడు. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఇంట్లో రేకుల పైకప్పునకు ఉన్న రాడ్‌కు తాడుతో ఉరివేసుకున్నాడు. దీంతో అతని తల్లి కిటికీలోంచి చూసి కేకలు వేయగా చుట్టుప్రక్కల వారు తలుపు పగలగొట్టి చూడగా అప్పటికే చనిపోయి ఉన్నాడు. తన కుమారుడు ఇంట్లో జరిగే చిన్నచిన్న విషయాలకు మనస్థాపం చెందే వాడని దీంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి తండ్రి నోముల లక్ష్మయ్య ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు ఎస్ఐ మల్లయ్య కేసు దర్యాప్తు జరుపుతున్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

మోత్కూరు, డిసెంబర్19 : ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. విద్యారంగ అభివృద్ధిలో ఎన్నో సేవలను అందిస్తున్నారని, వారి సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యిందన్నారు. గురుకుల, కేజీబీవీ, సంక్షేమ హాస్టళ్లలో నాణ్యమైన బియ్యం సరఫరా చేయకపోవడం వల్ల విద్యార్థులు పుడ్ పాయిజన్‌కు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన వెంట కె.యాదయ్య, పి.మల్లేశ్ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ గుట్ట పట్టణాధ్యక్షుడిగా కుమార్

యాదగిరిగుట్ట, డిసెంబర్19 : ఎమ్మార్పీఎస్ యాదగిరిగుట్ట పట్టణ నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా బూడిద కుమార్, అధికార ప్రతినిధిగా బూడిద నవీన్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల అధ్యక్షుడు ఆకారపు లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు బూడిద జానీ పాల్గొని మాట్లాడారు. సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తూ ఎస్సీ వర్గీకరణ చేసి తీరుతామని అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు గోపి నాగరాజు, నాయకులు బూడిద సింహయ్య, పాపట్ల క్రాంతి, మల్లేశ్, మచ్చి, వంశీ, శ్రీకాంత్, గణేశ్, మధు, శివ, సాయితేజ, చంటి పాల్గొన్నారు.

బీబీనగర్ చెరువులో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

బీబీనగర్, డిసెంబర్ 19 : బీబీనగర్ మండల కేంద్రంలోని పెద్ద చెరువులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. ఎస్ఐ ఎన్ రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం బీబీనగర్ పెద్ద చెరువులో ఓ గుర్తు తెలియని మృతదేహం నీళ్లలో తేలియాడుతూ ఉండటాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడు సుమారు 35-40 సంవత్సరాల వయస్సు ఉంటుందని, చర్మం ఊడిపోయి గుర్తుపట్టలేని స్థితికి చేరుకుందన్నారు. మృతుడు నీలం రంగు జీన్సు పాంటు ధరించి ఉన్నాడని, సుమారు 5 రోజుల క్రితం మృతి చెంది ఉంటాడని పేర్కొన్నారు. కారోబార్ సిద్దుల ప్రభాకర్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కేరళ ట్రెక్కింగ్ క్యాంప్‌నకు ఎన్‌సీసీ విద్యార్థి ఎంపిక

బండారు చంద్రశేఖర్

వలిగొండ, డిసెంబర్19 : మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్‌సీసీ విద్యార్థి బండారి చంద్రశేఖర్ కేరళ ట్రెక్కింగ్ క్యాంపునకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్‌కుమార్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 31(టి) బెటాలియన్ నల్లగొండ నుంచి కేరళ రాష్ట్రంలో ఈ నెల 21నుంచి 28 వరకు జరిగే ట్రెక్కింగ్ క్యాంపులో పాల్గొంటారని చెప్పారు. కళాశాలకు చెందిన విద్యార్థి కేరళ ట్రెక్కింగ్ క్యాంపునకు ఎంపిక కావడంపట్ల ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ కేర్‌టేకర్ కొంపెల్లి నరేశ్, ఉపాధ్యాయులు పరశురాములు, హనీఫ్, గణేశ్, మురళి, వెంకటాచారి, విజయ్, రవి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

బీబీనగర్ : ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న పంచాయతీ కార్మికులు, సీఐటీయూ నాయకులు

రామన్నపేట :ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు

బీబీనగర్, డిసెంబర్ 19 : ఎన్నికల హామీల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామ పంచాయితీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచాలని గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు ఎంపీడీఓలకు వినతి పత్రాలు అందజేశారు. ప్రభుత్వం అక్రమ అరెస్టులను నిరసిస్తూ మండల కేంద్రంలో నిసనలు చేపట్టి ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీబీనగర్‌లో నిరసన తెలిపిన కార్మికులు అనంతరం ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే డిసెంబర్ 27 నుంచి సమ్మె చేపడతారని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు పాశం బాలయ్య, కార్యదర్శి మందయాదగిరి, నాయకులు సిల్వర్ రమేశ్, కొమ్ము మల్లేశ్, తిక్క యాదగిరి, పొట్ట నరసమ్మ ,ఊట్ల లింగమ్మ, పొట్ట ఈశ్వరమ్మ, పొట్ట దేవమ్మ, పొట్ట సుగుణ పాల్గొన్నారు.

రామన్నపేట : పంచాయతీ కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని జీపీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బండెల భిక్షం డిమాండ్ చేశారు. సుభాష్ సెంటర్ వద్ద జీపీ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ర్యాలీగా వెళ్లి ఎంపీడీఓ యాకూబ్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. మండల కార్యదర్శి నకిరేకంటి రాము, మండల అధ్యక్షుడు గాదె ఎల్లయ్య, రేణుక, రాములు, సాయిలు, మంగమ్మ, కవిత, ముత్తయ్య పాల్గొన్నారు.

బొమ్మలరామారం : రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు ర్యాకల శ్రీశైలం ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ధర్నా నిర్వహించారు. పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షకార్యదర్శులు శ్రీపతి బాలరాజు, చింతల యాదగిరి, కార్మికులు గంగోజీ లక్ష్మీకాంతం, కొండమడుగు బాలయ్య, వెంకటేశ్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు మంచాల మధు ఆధ్వర్యంలో ఎంపీడీఓ రాపర్తి భాస్కర్ గౌడ్, ఎంపీఓ మజీదుకు పంచాయతీ కార్మికులు వినతిపత్రం అందజేశారు. కార్మికులు కలకొండ బాబు, సలీం, స్వామి, జయమ్మ, శంకరయ్య, శారదమ్మ, కిష్టయ్య, ఇందిరమ్మ పాల్గొన్నారు.


బొమ్మలరామారం : ఎంపీడీఓ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న పంచాయతీ కార్మికులు


భూదాన్ పోచంపల్లి : ఎంపీడీఓ రాపర్తి భాస్కర్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేస్తున్న పంచాయతీ కార్మికులు

మార్చి 21నుంచి టెన్త్ పరీక్షలు

రామగిరి, డిసెంబర్ 19: పదవ తరగతి వార్షిక పరీక్షలు మార్చి 21, 2025 నుంచి ఏప్రిల్ 4 వరకు జరుగుతాయని డీఈఓ భిక్షపతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వ పరీక్షల సంచాలకుడు పరీక్షల టైం టేబుల్ విడుదల చేసినట్లు పేర్కొన్నారు. అన్ని పాఠశాలల యాజమన్యాలు విద్యార్థులకు సమాచారం అందించాలని, సిలబస్ పూర్తి చేసి విద్యార్థులను పరీక్షలు సిద్ధం చేయాలని సూచించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం : ఏఈ

నకిరేకల్, డిసెంబర్ 19 : మండలంలోని ఆర్లగడ్డగూడెం, మర్రూర్, చందుపట్ల సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ సాయిగణేశ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 33 కేవీ తీగలకు ఆనుకున్న చెట్ల కొమ్మలను తొలగించడం, లైన్ ఏబీ స్విచ్‌ల రిపేరు నిర్వహిస్తున్నందున విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఎస్టీ గురుకుల హాస్టల్లో విద్యార్థుల మధ్య ఘర్షణ

మిర్యాలగూడ రూరల్, డిసెంబర్19 : మండలంలోని అవంతీపురం గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో బుధవారం రాత్రి విద్యార్థులు మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. పాఠశాల టెన్త్ క్లాస్ విద్యార్థులు ముగ్గురు హాస్టల్ రూంలో ఘర్షణ పడగా ఒక విద్యార్థి తలకు గాయమైనట్లు తెలిసింది. పాఠశాల ఏఎన్ఎం ప్రథమ చికిత్స చేసింది. గురువారం ఉదయం సదరు విద్యార్థి తల్లిదండ్రులకు ఫోన్‌ద్వారా సమాచారం ఇవ్వడంతో వారు పాఠశాలకు వచ్చి ఆందోళన చేయడంతో గాయపడిన విద్యార్థికి మిర్యాలగూడ పట్టణంలో వైద్యం చేయించినట్లు సమాచారం. దాడి చేసిన విద్యార్థిని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రెండు రోజులు ఇంటికి పంపించారు. ఈ విషయంపై ప్రిన్సిపాల్ అజయ్‌కుమార్‌ను వివరణ కోరగా తాను సెవులో ఉన్నానని తెలిపారు.

ముంబై బోటు ప్రమాదంలో బీబీనగర్ వాసి మృతి

ప్రవీణ్ కుమార్ శర్మ (ఫైల్)

బీబీనగర్, డిసెంబర్ 19 : అరేబియా సముద్ర జలాల్లో ఎలిఫెంటా దీవులకు వీహార యాత్రలో భాగంగా ఫెర్రీ బోటులో (నీల్ కమల్) 112 మంది ప్రయాణికులు వెళ్లారు. ఇదే సమయంలో ఇండియన్ నేవీకి చెందిన స్పీడ్ బోటుకు సమస్యలు తలెత్తడంతో సరిచేసేందుకు పరిశ్రమకు చెందిన ఇద్దరితో పాటు నేవీ సిబ్బంది ముగ్గురు కలిసి బోటుకు మోటార్ ట్రయల్స్ చేస్తున్నారు. మోటార్ ట్రయల్స్‌లో భాగంగా అదుపుతప్పిన బోటు ముందుగా వెళ్తున్న ఫెర్రీ బోటును ఢీ కొట్టింది. దీంతో బోటు ప్రమాదంలో 13 మంది అక్కడికక్కడే మృతి చెందారు. ఇందులో యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన ప్రవీణ్ కుమార్ శర్మ ఉన్నారు. చెన్నైకి చెందిన ముకుమ్ మరైన్ ప్రై లిమిటెడ్ పరిశ్రమలో సర్వీస్ ఇంజినీర్‌గా ఆయన పనిచేస్తున్నారు. నావీ బోటులో సమస్య తలెత్తడంతో పరిశ్రమ తరపున బోటును రిపేర్ చేయడానికి ముంబైకి వెళ్లారు. బోటు రిపేర్ చేసిన అనంతరం ట్రయల్స్ చేస్తుండగా అదుపుతప్పిన నావీ బోటు ఎదురుగా వచ్చిన ఫెర్రీ బోటును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ప్రవీణ్ కుమార్ శర్మ అక్కడికక్కడే మృతిచెందారు.

జీతం పెంచాలని పారిశుధ్య కార్మికుల వినతి

చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్, కమిషనర్‌కు వినతి పత్రం ఇస్తున్న పారిశుధ్య కార్మికులు

చౌటుప్పల్, డిసెంబర్ 19 : జీతాలు పెంచాలని కోరుతూ చౌటుప్పల్ మున్సిపల్ పారిశుధ్య కార్మికులు గురువారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డికి వినతి పత్రాలు సమర్పించారు. చాలీ చాలని జీతాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. తమకు రూ.22వేల జీతం పెంచుతూ తీర్మానం చేయాలని కోరారు. కార్మికులు బి.లావణ్య, లక్ష్మమ్మ, సత్తమ్మ, సునీత, లింగమ్మ, స్వప్న, ఝాన్సీ, పోశమ్మ, పద్మ, చంద్రమ్మ, మల్లీశ్వరీ, సురేశ్. అశ్విని, యాదయ్య, పారిజాత, ముత్యాలు, యాదమ్మ, విజయ, అనిత,శ్యామల, మైసమ్మ పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

సమావేశంలో మాట్లాడుతున్న కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నాకరం కోటంరాజు

భువనగిరి అర్బన్, డిసెంబర్ 19: రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని, ఏడాది గడుస్తున్నా నేటికీ కార్మిక శాఖకు మంత్రిని నియమించలేదని కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నాకరం కోటంరాజు అన్నారు. పట్టణంలోని సీఐటీయూ జిల్లా కార్మిక సంఘం జిల్లా నాయకుల సమావేశంలో గురువారం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని కూడా నేటికి ప్రభుత్వం నియమించలేదన్నారు. భవన కార్మికులకు బైక్‌లు అందిస్తామని మేడే సాక్షిగా ప్రకటించినా అమలుకు నోచుకోలేదని తెలిపారు. కార్మికులకు ప్రమాద బీమాను రూ.ఆరు లక్షల నుంచి రూ.10 లక్షల వరకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధక్ష్య, కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం, నాయకులు గొరిగె రాములు, కూరెళ్ల నర్సింహ, తూటి వెంకటేశ్, శివకుమార్, గాదె కృష్ణ, మారయ్య, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలని ధర్నా

ధర్నా చేస్తున్న ధర్మ సమాజ్ పార్టీ నాయకులు

భువనగిరి అర్బన్, డిసెంబర్ 19 : రాష్ట్రంలో ఉచిత విద్య, వైద్యం, నిరుద్యోగులకు ఉపాధి, భూమిలేని పేదలకు ఎకరం భూమి, ఇల్లు లేనివారికి 200 గజాల ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నల్ల నరేందర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి మూడు రోజులవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ప్రాణం పోయేవరకూ చూస్తారా? అని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాసాల వినోద్ అన్నారు. పట్టణంలోని చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు ఆయన గురువారం మద్దతు తెలిపారు. అనంతరం పట్టణంలోని ప్రధాన రహదారిలో ధర్నా చేశారు. నరేందర్ ఆరోగ్యం క్షీణించిపోతున్నదని, ఇప్పటికైనా ప్రజా సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నాయకులు లింగస్వామి, శాంతికుమార్, శివ, శ్రీకాంత్, సాయి, మహేశ్, రాకేశ్, నరేందర్, వెంకటేశ్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

పెద్దపూర,డిసెంబర్ 19 : మండల కేంద్రంతోపాటు, బట్టుగూడెం గ్రామం లో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను కలెక్టర్ ఇలా త్రిపాఠి తనిఖీ చేశారు. సర్వేను అధికారులు వేగవంతం చేయాలని, దరఖాస్తుల పరిశీలనలో సమస్యలు ఏర్పడితే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్‌కు తెలుపాలని సూచించారు. సర్వే సందర్భంగా దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసిన వారితో మాట్లాడి అప్‌లోడ్ చేసిన వివరాలను ఆన్‌లైన్‌లో పరిశీలించారు. హౌసింగ్ పీడీ రాజకుమార్, ఎంపీడీఓ ఉమాదేవి ఉన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : పీఏపల్లి పీహెచ్‌సీని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. అనంతరం అంగడిపేటలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించారు. తాసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ చంద్రమౌళి, వైద్యాధికారి రంజిత్‌కుమార్ ఉన్నారు.

ఐటీ టవర్‌లో ప్రభుత్వ ఉద్యోగులకు శిక్షణ

- ఐటీ డిప్యూటీ సెక్రటరీ భవేశ్ మిశ్రా

ఐటీ టవర్‌ను పరిశీలిస్తున్న భవేశ్ మిశ్రా

నల్లగొండ, డిసెంబర్ 19: నల్లగొండ ఐటీ టవర్ ద్వారా ఉద్యోగులకు ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్‌పై శిక్షణ ఇవ్వనున్నట్లు రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ డిప్యూటీ సెక్రటరీ, భవేశ్ మిశ్రా తెలిపారు. గురువారం కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి హైదరాబాద్ రోడ్డులో ఉన్న ఐటీ టవర్‌ను సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ ఐటీ టవర్ నిర్మాణ పరంగా బాగా ఉన్నందున ఇక్కడ ప్రభుత్వ ఉద్యోగులకు ఏఐపై శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు సూచించారు. ఉద్యోగులను గుర్తించటంతో పాటు 20 బ్యాచ్‌లుగా విభజించి శిక్షణ ఇవ్వాలన్నారు. 500 మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులతో జపాన్‌కు చెందిన ఒక కంపెనీ తన కార్యకలాపాలు నిర్వహించనున్నదని, టవర్‌లో ఆర్టిఫిషల్ ఇంటలిజన్స్ పరికరాలు సైతం ఏర్పాటు చేస్తామని చెప్ప